ప్రజాశక్తి
శుక్రవారం 1 సెప్టెంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

పేదల సంక్షేమమే ధ్యేయం

మంత్రి ఆదిమూలపు సురేష్



గడప గడపకూలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-పెద్దారవీడు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని చట్లమిట్ల సచివాలయం, రాజంపల్లి గ్రామ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు విరించారు. అదేవిధంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నవతర్నాలు పథకం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదల విద్యార్థులకు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లి ఉన్నత చదవులు అభ్యశించే విద్యార్థులకు రూ.1కోటి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇంటివద్దకు ప్రభుత్వ సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన డీప్‌బోరును మంత్రి ప్రారంభించారు. తొలుత గ్రామ సర్పంచి ఏరువ అల్లురమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంత్రి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డెవలప్మెంట్ ఆఫీసర్ సాయికుమార్, తహాశీల్దారు కష్ణారెడ్డి, యుఆర్‌డి బాలకోటయ్య, పంచాయతీ రాజ్ ఎఇ రవీంద్రారెడ్డి, విద్యుత్ ఎఇ రమేష్, ఎపిఒ సాంబశివరావు, ఎపిఎం శ్రీనివాసులు, వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి, జడ్‌పిటిసి చలమారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి. సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, నాగరాజు సుబ్బయ్య వెంకట్ రెడ్డి, ఎంపిటిసి గోదాపు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కాశిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామచంద్రుడు యాదవ్, ఆలయ ఛైర్మన్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌పై ఆశలు ఆవిరి..

- వర్షాభావంతో ఇప్పటికీ 18శాతమే సాగు
- ఆగస్టు తర్వాత ప్రత్యామ్నాయ పంటలకే అవకాశం
- వర్షాలు కురిస్తేనే రబీసాగు
- సాగునీటిపైనా సందిగ్ధం



వర్షాభావంతో ఎండిపోయిన పత్తి పైరు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఖరీఫ్‌పై ఆశలు ఆరివి అయినట్లే. ఎందుకంటే ఆగస్టు నెలాఖరుతో ఖరీఫ్ సీజనుకు అదును దాటుతుంది. గడిచిన మూడు నెలల్లో సాగు జరిగితే సెప్టెంబరులో ఎదుగుదల, పూతపిందె..తర్వాత నూర్పిడి ఉంటుంది. ఇప్పటి వరకూ 18 శాతం విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయి.గ్రామాల్లో రైతులు పొలాలు దున్ని సిద్ధంగా ఉన్నారు. జూన్ నుంచి ఇప్పటి వరకూ సరైన వర్షాలు లేవు. దీంతో సాగు ముందుకు సాగలేదు. ఖరీఫ్ పంటలపై ఆశలు కనిపించడం లేదు. మరోవైపున రబీ కూడా రానే వస్తోంది. వర్షాలు పడితే తప్ప రబీలోనూ పంటలపై ఆశలు కనిపించడం లేదు. మరోవైపు సాగర్ రిజర్వాయర్ లోనూ నీరు లేనందున మాగాణి సాగుపైనా సందిగ్ధం నెలకొంది. కరువు పరిస్థితులు దేశమంతా కొనసాగుతున్నాయి. ఎగువప్రాంతాల్లో వర్షాలు లేనందున డ్యాములకు నీరు రాలేదు. మాగాణి, ఆరుతడి పంటల సాగు కూడా గగనంగానే మారింది. వరినారు పోశారు. పొగనారు మళ్ల పోస్తున్నారు. నీటిపైనే స్పష్టత లేదు. వర్షాలపైనా నమ్మకం లేదు. మూడు నెలలుగా రైతులు ఖాళీగానే ఉన్నారు. సాగుచేసిన అరకొర పంటలు కూడా ఎండుతున్నాయి. ఏ పంటకూడా చేతికి అందే పరిస్థితి లేదు. కొన్ని చోట్ల నువ్వు సాగుచేశారు. ఇపుడే పీకారు. ఏదేమైనా జిల్లాలో నాలుగేళ్ల తర్వాత మళ్లీ కరువు వచ్చింది. నీటి సమస్య కూడా జఠిలమయ్యేలా ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే భూగర్జజలాలు కూడా అడుగంటేలా ఉన్నాయి. ఇప్పటికే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఖరీఫ్ సాగు అర్థాంతరగా ఆగిపోవడానికి కారణం వర్షాభావమే. మూడు నెలల్లో 30 శాతం లోటు ఉంది. జూన్‌లో 57.9 మిల్లీమీటర్లకు గానూ 45.1 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. జూలైలో 87.8 మిల్లీమీటరు గానూ 85.2 మిల్లీమీటరు కురిసింది.ఆగస్టులో 92 మిల్లీమీటరు గానూ 16.2 మిల్లీమీటరు కురిసింది. అంటే 75.1శాతం లోటు ఈనెలలోనే ఉంది. దీంతో పంటల సాగు ఆవిరైంది. ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 2,17,095 హెక్టార్లలో వివిధ పంటలు సాగు అవ్వాల్సిఉంది. ఇప్పటి వరకూ 38,337 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. గతేడాది 71,558 హెక్టార్లలో సాగయ్యాయి. ఇందులో వరి 1,254 హెక్టార్లు, ▶ 2లో

మతోన్మాద విధానాలపై పోరాటం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విలేకరులతో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పర్చూరు

కేంద్రంలోని మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించటంలో, ధరలను అదుపు చేయటంలో విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కోర్టు వాయిదా నిమ్తితం గురువారం పర్చూరు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీల పరిస్థితి మూడుముక్కలాటగా తయారైందన్నారు. సొంత ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒక్క మాట కూడా మాట్లాడే పరిస్థితి లేకుండా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో కలసి వచ్చే పార్టీలతో కలిసి ఆందోళన చేయనున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగా ఈనెల 4న మండల కేంద్రాలలో ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.400కే ప్రజలకు గ్యాస్ సిలిండర్ల అందించాలన్నారు. విద్యుత్‌ను గహ వినియోగానికి యూనిట్ రూ.1, పరిశ్రమలకు రూ. 1.50 వంతులన ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువకుల కోసం డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని వనరులను అంబానీ, అదానీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయని విమర్శించారు. అప్పులు చేయడంలో దేశంలో మన రాష్ట్రం నాలుగో స్థానంలో ఉండటం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. సోలార్ పేరుతో అదానీ సంస్థకు రాయలసీమ ఏజన్సీ ప్రాంతాలలో 75వేల ఎకరాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో వర్షాభావ, కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. భారతమాల పేరుతో రైతుల వద్ద నుంచి 15వేల ఎకరాలను సేకరించి రియల్ ఎస్టేట్‌కు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేక, నిర్వహణ భారం మోయలేక రాష్ట్రంలో 50 ఎత్తిపోతల పథకాలు మూలనపడ్డాయన్నారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగిస్తే సాగర్ కాలువపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. గుంటూరు – బాపట్ల జిల్లాల్లో 50గ్రామాలలో తాగు, సాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం ద్రోహం చేస్తుందన్నారు. దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీలు పోరాటం చేసే స్థితిలో లేకపోవటం రాష్ట్ర ప్రజల దురదష్టమన్నారు. ప్రజలపై చెత్తపై పన్ను భారం మోపారన్నారు. ఇసుక, మద్యంతో రాష్ట్రాన్ని దోచు ▶ 2లో

రిజిస్ట్రేషన్ల కోసం కార్డుప్రైమ్ 2.0

- నేటి నుంచి అమలులోకి
- నూతన విధానంలో 20 నిమిషాలలో రిజిస్ట్రేషన్
- జీవనోపాధి పోతుందని డాక్యుమెంట్ రైటర్ల ఆందోళన



ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్డుప్రైమ్ 2.0ను అమలులోకి తేనుంది. ప్రజల ఆస్తులకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలైన డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని పూర్తిగా అన్‌లైన్ విధానంలో తెచ్చేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ కార్డుప్రైమ్ 2.0ను తెరపైకి తెచ్చింది. ఈ ఆన్‌లైన్ విధానం వల్ల తాము జీవనాధారాన్ని కోల్పోతామని దస్తావేజు లేఖర్లు గత రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. నూతన విధానం వల్ల నాన్‌జ్యుడిషియల్ స్టాంపు పేపర్లతో కూడిన డాక్యుమెంట్లతో పనిలేదు. పాత విధానం ద్వారా వచ్చే డాక్యుమెంట్‌లో సదరు ఆస్తి తమకు ఎలా వచ్చింది అన్న వివరాలు సమగ్రంగా ఉంటాయి. ఆన్‌లైన్ డాక్యుమెంట్ విధానంలో అమ్మిన వ్యక్తి,కొన్న వ్యక్తి వివరాలు, విస్తీర్ణం,సర్వే నెంబరు, హద్దులు మాత్రమే ఉంటాయి. ఆస్తి స్వభావం, ఆస్తి మూలాలకు సంబంధించిన వివరాలు ఉండవు. అందువల్ల ఆన్‌లైన్ విధానం పట్ల ప్రజలు సుముఖత చూపడం లేదని తెలుస్తుంది. కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో పైలెట్ ప్రాజెక్టు కింద కార్డు ప్రైమ్ 2.0ను అమలు చేశారు. అక్కడ ఈ విధానంలో రిజిస్ట్రేషన్లు చేసుకోలేదని తెలుస్తుంది. కొత్తవిధానంలో దరఖాస్తుదారుడే స్వయంగా డాక్యుమెంట్‌ను ఆన్‌లైన్‌లో రూపొందించుకోవాలి. ఇందుకోసం రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్ళి లాగిన్ అయిన ఏ రకమైన డీడ్ రాయించుకోవాలో దానికి సంబంధించిన పార్మాట్‌ను ఎంపిక చేసుకుని వివరాలు నమోదు చేసుకుని దాన్ని రిజిస్టార్‌కు లింక్ రూపంలో పంపాలి. రిజిస్ట్రార్ దాన్ని పరిశీలించాక ఏమైనా సవరణలు ఉంటే తెలియజేస్తారు. అన్ని సరిచూసుకున్నాక అమ్మేవారు, కొనేవారు బయెమెట్రిక్ విధానంలో వేలిముద్ర వేస్తే సరిపోతుంది. సంతకాలతో పని ఉండదు.అన్ని పూర్తయ్యాక రిజిస్ట్రార్ సదరు డాక్యుమెంట్‌ను పిడిఎఫ్ రూపంలో ధరఖాస్తుదారునికి మెయిల్ చేస్తారు. కొత్త వెర్షన్ ▶ 2లో

ఖరీఫ్‌పై ఆశలు ఆవిరి

(మొదటిపేజీ తరువాయి)

సజ్జ 2,339, మొక్కజొన్న 1,903, చిరుధాన్యాలు 325హెక్టార్లలో సాగయ్యాయి. కంది 79,761 హెక్టార్లకు గానూ 9, 753 హెక్టార్లలో సాగయింది. వేరుశనగ 300 హెక్టార్లు, నువ్వు 688 హెక్టార్లు, ఆముదాలు 710 హెక్టార్లు, మిరప 2883 హెక్టార్లలో సాగయ్యాయి. పత్తి 12,527 హెక్టార్లలో సాగుచేశారు. స్వల్పంగా కూరగాయల సాగు చేపట్టారు. ఇవి కూడా ఆశాజనకంగా లేవు. మరో నెలరోజులపాటు ఖరీఫ్‌కు అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే సెప్టెంబరులో వర్షాలు కురవాలి. సాధారణ వర్షపాతమే 128.5 మిల్లీమీటరు ఉంది.ఇప్పటికే కరువు పరిస్థితులున్నందున భారీ వర్షాలు కురిస్తే తప్ప ఖరీఫ్‌పై ఆశలు పోయినా రబీకి సానుకూలత ఏర్పడుతుంది. వర్షాలు లేకుండా ప్రత్యామ్నాయ పంటలపైనా దృష్టిసారించినా ఫలితం కనిపించడం లేదు.

మతోన్మాద విధానాలపై పోరాటాలకు సన్నద్ధం

(మొదటిపేజీ తరువాయి)

కుంటున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు ప్రజలు, పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. శ్రీనివాసరావు వెంట సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు పూనాటి ఆంజనేయులు, పెంట్యాల హనుమంతరావు, బండి శంకరయ్య, జి.ప్రతాప్‌కుమార్ ఉన్నారు.

రిజిస్ట్రేషన్ల కోసం కార్డుప్రైమ్ 2.0

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం సెప్టెంబరు 1 నుంచి అందుబాటులోకి తెస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ దశలవారీ సెప్టెంబరు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. నూతన విధానం అమలు ద్వారా తమకు పని లేకుండా పోతుందని దస్తావేజు లేఖర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన విధానం తమ జీవనభృతిని దెబ్బతీసేలా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నూతన విధానం ద్వారా సులభతరమవుతుందని ప్రభుత్వం చెబుతోంది. డాక్యుమెం ట్లు స్కానింగ్ ప్రక్రియ ఉండదు కాబట్టి రిజిస్ట్రేషన్ 20 నిమిషాల్లో పూర్తవుతుందని చెబుతున్నారు. నూతన విధానం ద్వారా తాము చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఛార్జీల వివరాలను తామే చూసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్ ఛార్జీలు సులభతరంగా ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించవచ్చని చెబుతున్నారు. ఈ విధానంలో దరఖాస్తుదారుడు ఎలాంటి ఫిజికల్ డాక్యు మెంట్లు రిజిస్ట్రార్ వద్దకు తీసుకువెళ్ల నవసరంలేదని చెబుతున్నారు. నూతనంగా కార్డుప్రైమ్ 2.0ను అమలులోకి తెస్తున్నప్పటికీ పాత పద్ధతి కూడా అందుబాటులో ఉంటుం దని దరఖాస్తుదారుడు తనకు ఇష్టమైన రీతిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ఇబ్బందులు ఉండవని అధికారులు చెబుతున్నారు. దస్తావేజు లేఖర్ల ఆందోళన కారణంగా జిల్లాలో కోట్ల రూపాయల విలువజేసే లావాదేవీలు నిలిచిపోయాయి. బుధ, గురువారాలు మంచి రోజులు కావడంతో ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగేవి. దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ సమ్మె కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.

యువకుడికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండల పరిధిలోని భూపతిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో విద్యుదా ఘాతంతో మృతిచెందిన వేశపోగు రాజకుమార్(23) భౌతిక కాయానికి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి గురువారం నివాళి అర్పించారు. మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు వెళ్లి రాజ్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఎదుట తమ గోడును విన్నవించుకున్నారు. తమ కుమారుడి చావుకు కారణమైన ఏఈ అంబటి రాయుడు, లైన్‌మెన్‌పై చర్యలు తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

ప్రకాశంను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-కొండపి

ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించి, జిల్లా అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం కొండపిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి కెజి మస్తాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 1970లో గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలోని వెనకబడిన ప్రాంతాలను వేరుచేసి ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ 53 ఏళ్ల కాలంలో పాలక పార్టీల నిర్లక్ష్యం, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు తగిన కృషి చేయనందువలన జిల్లా పేరుకే ప్రకాశంగా మిగిలి, జిల్లా ప్రజల జీవితాలు చీకట్లో నిండాయని అన్నారు. నేటికీ వెనకబడిన జిల్లాగానే ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వెనకబడిన జిల్లాగా ప్రకటించేందుకు సిద్ధంగా లేవని ఆయన అన్నారు. ప్రధానమైన పంటలన్నీ వర్షాధారంగానే సాగు చేయబడుతున్నాయని, ప్రభుత్వం క్రటించిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికానందున వ్యవసాయ రంగంలో సంక్షోభం కొనసాగుతోందని అన్నారు. కనీసం తాగునీరు లేక ప్రజలు కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగుతోందని, రామతీర్థం, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు పూర్తి కాలేదని, సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయిందని అన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడారు కనిగిరి నిమ్స్ ఊసే లేదని



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సిపిఎం ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు టి నాగరాజు, సిపిఎం జిల్లా నాయకులు ఎం రమేష్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ కుడి కాలువ రెండో దశను ప్రారంభించాలని, జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలని కోరారు. కొండేపి నియోజకవర్గ కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధి కోసం జరిగే ఉద్యమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వి మోజస్, మల్లెల కొండయ్య, కాలే మల్లిఖార్జునరావు, వేజెండ్ల సింగయ్య, గడ్డం వందనం, ముప్పరాజు చిన్నబ్రహ్మయ్య, ఎం పెద్దపేతురు, ఏ సూరిబాబు, పారాబత్తెన శ్రీనివాసులు, వై రూబెన్, అంగలకుర్తి రవీంద్ర, సిహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యాపకులు

మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ చేరిన విద్యార్థినులకు తరగతులు గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ మీటింగ్ ద్వారా విద్యార్థినులను ఉద్దేశించి మలినేని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభా కాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మూర్తి, కళాశాల డైరెక్టర్ జయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాచకొండ శ్రీనివాసరావు ఏవో పత్తిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్ఎన్‌హెచ్ హెచ్‌ఓడి వసుమతి, సిఎస్సి హెచ్‌ఓడి డాక్టర్ శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరావు, ఏవో వెంకటేశ్వర్ రావు, కళాశాల చైర్మన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

టిడిపి వస్తేనే అందరికీ న్యాయం: నారపశెట్టి

ప్రజాశక్తి-దరిశి

టిడిపి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు అన్నారు. గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు చేరిన సందర్భం గా దరిశిలో కనకదుర్గమ్మ ఆలయం నుంచి పార్టీ కార్యాలయం వరకు టిడిపి ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్లు పాదయాత్ర జరిగింది. గడియార స్తంభం సెంటర్‌లో ఎన్‌టిఆర్, నారపశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నారపశెట్టి పాపారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయ తీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, ఓబులరెడ్డి, కూరపాటి శ్రీను, నెమిలయ్య, నాగులపాటి శివకోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, నాయకులు దారం సుబ్బారావు, నారపశెట్టి మధు, గొర్రె సుబ్బారెడ్డి, వెలుగొండారెడ్డి, గాలెయ్య, బాలయ్య, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

కనిగిరి: కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ సన్నాహక సమావేశం కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడ్కో గృహ సముదాయం వరకు సంఘీభావ పాదయాత్రను నిర్వహించారు. వైసిపిని సాగనంపేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో యువగళం సంఘీభావ ప్రదర్శన గురువారం సాయంత్రం చేపట్టారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి అధ్యక్షతన జరిగిన పాదయాత్ర కాలేజి రోడ్డులో ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, టిడిపి నాయకులు డి మస్తానయ్య,



శింగరాయకొండలో నాయకులకు గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు

పిహెచ్ ఖాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలంలో శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాదయాత్ర చేపట్టారు. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అడ్డరోడ్డు నుంచి జరుగుమల్లి వరకు పాదయాత్ర నిర్వహించి అక్కడ ఊసేరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల్లో యువగళం పాదయాత్ర సాగుతోందన్నారు. పాదయాత్రకు వచ్చిన డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని, డాక్టర్ నూకసాని బాలాజీని గజమాలతో ఘనంగా సత్కరించారు.

చీమకుర్తి: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 200 రోజులు ముగిసిన సందర్భంగా పాదయాత్రకు మద్దతుగా టిడిపి ఆధ్వర్యంలో చీమకుర్తిలో ర్యాలీ నిర్వహించారు. గురువారం రాత్రి పట్టణంలో పలు వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధరరావు, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, యడ్లపల్లి రామబ్రహ్మం, మండల అధ్యక్ష కార్యదర్శులు జి రాఘవరావు, వేల్పుల శ్రీను, గొల్లపూడి కోటేశ్వరరావు, ముప్పూరి చలమయ్య, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

చెత్త పేరుకుపోతోంది

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో చెత్త పేరుకుపోతోందని, మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, అధికారులు, సిబ్బంది మాట వినే పరిస్థితి లేదని అధికార పార్టీ ఆక్షేపించింది. ఇందుకు ప్రతిపక్షం సైతం వంతపాడింది. పాలనారంగం కూడా బాగోలేదని అసహనం వ్యక్తమైంది. స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య లోపంపై మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్‌తో పాటు టిడిపికి చెందిన ప్రతిపక్ష కౌన్సిలర్ నాలి కొండయ్య అస్త్రాలు సంధించారు. వైస్ చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ నెలల తరబడి కాలువలు తీయడం లేదన్నారు. ఇంత దయనీయ పరిస్థితి గతంలో చూడలేదన్నారు. పద్ధతి మార్చుకోకపోతే నష్టం జరుగుతుందన్నారు. 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్, టిడిపి కౌన్సిలర్ నాలి కొండయ్య మాట్లాడారు. సమావేశం లో కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ బిఎస్ గిరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, ఏఇ పి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-కొత్తపట్నం: కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో కోటేరు డొంక పనులను పలువురు ప్రజాప్రతినిధులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు స్థానిక సర్పంచి నంబూరు సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో డొంక రోడ్లు గ్రావెల్ పనులు జరుగుతున్నాయని, అందులో భాగంగానే అల్లూరు గ్రామంలో పనులను పరిశీలించడానికి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు తనయులు ప్రణీత్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయులు రాఘవరెడ్డి వచ్చారని అన్నారు. వైసిపి మండల అధ్యక్షులు ఆళ్ల రవీందర్‌రెడ్డి, అల్లూరి సీనియర్ నాయకులు విఆర్సి రెడ్డి, వేమా శ్రీనివాసరావు, మత్స్యకార డైరెక్టర్ వాయిల సుమతి, అల్లూరు ఎంపిటిసి శాంతారావు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 1 సెప్టెంబర్ 2023


జెసిబితో పనులు ప్రారంభానికి సిద్ధమైన గ్రామస్తులు

సొంత నిధులతో రోడ్లు మరమ్మతులు

ప్రజాశక్తి-పామూరు

ఎన్ని ప్రభుత్వాలు మారిన రేగుచెట్లపల్లి గ్రామానికి వెళ్ళే దారి నేటికి అభివృద్ధికి నోచుకోలేదని రేగుచెట్లపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మోపాడు గ్రామం నుంచి రేగుచెట్లపల్లి గ్రామానికి వెళ్ళాలంటే చిల్లచెట్ల నుంచి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వం హయాంలో నాయకులు చుట్టూ తిరిగిన నేటికి ప్రయోజనం లేదని గ్రామస్తులు రమణారెడ్డి, మస్తాన్‌రావు, మాలకొండారెడ్డిలు ఆరోపించారు. ప్రభుత్వాల మీద నమ్మకం పోవడంతో గ్రామంలోకి రావాలంటే రోడ్డు అవసరమైనది. గ్రామస్తులందరూ ఐక్యమై వారే సొంత నిధులు వసూలు చేసుకుని రోడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు.

ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ బదిలీ

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ఎంపీడీవో కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న డి ఈశ్వరమ్మ ఇంచార్జ్ ఎంపీడీవో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే ఆమెకు ఎంపీడీవోగా పదోన్నతి రావడంతో నెల్లూరు జిల్లాకు బదిలీ చేస్తూ అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి.



కూలింగ్ వాటర్‌క్యాన్లు ఇస్తున్న దృశ్యం

వాటర్ క్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు గురువారం కూలింగ్ వాటర్ క్యాన్లను బహూకరించారు. యర్రగొండపాలెంనకు చెందిన కంచర్ల పూలసుబ్బయ్య గౌడ్ ఆరు వాటర్ కూలింగ్ క్యాన్లను వైద్యశాలలోని రోగుల అవసరార్ధం బహుకరించారు. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏరియా వైద్యశాలలో రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాతలు సహకరిస్తే రోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వాటర్ క్యాన్లను బహూకరించిన కంచర్ల పూల సుబ్బయ్యగౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి కంభం రూరల్..

మండలంలోని తురిమెల్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి సాగు రైతులకు పొలంబడి కార్యక్రమం ద్వారా వరి సాగు విధానంపై అవగాహన కల్పించారు. పురుగు మందులను విపరీతంగా వాడడం వల్ల కలిగే దుష్ఫలితాల గురించి, విత్తన శుద్ధి వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. వరి విత్తనాలను విత్తన శుద్ధి చేసుకుని నారు వేసుకుని నాటుకోవడం వల్ల తెగుళ్లను నివారించుకోవచ్చని వ్యవసాయ అధికారిని డాక్టర్ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సిహెచ్ పాపారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి చిన్నారి అపహరణ

పోలీసుల గాలింపు చర్యలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ఓ చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కనిగిరి డిఎస్‌పి రామరాజు తెలియజేసిన వివరాల ప్రకారం.. చింతలపాలెం ఎస్సీ కాలనీకి చెందిన సామ్యేలు, కెజియా దంపతుల కుమారుడు మైలారి సాత్విక్ సలోమ్ (ఒక సంవత్సరం నాలుగు నెలల బాలుడు)ను బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారు. బాలుడు తండ్రి సామేలు బేల్దారి పనుల నిమిత్తం తిరుపతి వెళ్లి ఉండగా, బాలుడి తల్లి కెజియా, నాయనమ్మ తిరుపాలమ్మతో కలిసి ఇంటి వరండాలో నిద్రపోయారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తన కుమారుడు మంచం పై లేకపోవడాన్ని గమనించిన తల్లి కెజియా పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.


మైలారి సాత్విక్ సలోమ్ (ఫైల్)

ఫలితమివ్వని పోలీసుల గాలింపు చర్యలు: బాలుడు కనిపించకుండా పోయినట్టు సమాచారం అందుకున్న పోలీసులు చేపట్టిన గాలింపు చర్యలు ఫలితాన్ని ఇవ్వలేదు. ఒంగోలు క్రైమ్ అడిషనల్ ఎస్పీ సుదీర్ బాబు, కనిగిరి డిఎస్పి రామరాజు, సిఎస్‌పురం, పామూరు, వెలిగండ్ల, హెచ్‌ఎం పాడు ఎస్సైలు పి అనిల్ కుమార్, సురేష్‌బాబు, మహేష్‌కుమార్, శివనాగరాజులు తమ సిబ్బందితో కలిసి మండలంలోని పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని పలు దేవాలయాలు, చెట్లపొదలు, బావులు తదితర ప్రాంతాలలో గాలింపు చర్యలు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బందాలు ఈ గాలింపు చర్యల్లో పాల్గొన్నాయి. బాలుడి తల్లి కెజియ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి అనిల్ కుమార్ తెలిపారు.

ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసులో వ్యక్తి అరెస్టు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

ప్రజాశక్తి చీరాల

ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసులో ఓ వ్యక్తి ఒన్‌టౌన్ సిఐ మల్లికార్జునరావు అరెస్టు చేసినట్లు డిఎస్‌పి ప్రసాదరావు తెలిపారు. తన కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం... ఈ నెల 24న చీరాల చర్చి కాంపౌండ్‌కు చెందిన బెజ్జం క్రాంతి కుమార్ వైకుంఠపురం స్వర్ణ గేటు సమీపంలో సెల్‌లో మాట్లా డుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన పూనాడ మణికంఠ రెడ్డి అనే వ్యక్తి తనను ఎందుకు వీడియో తీసున్నావంటూ కాంత్రి కుమార్ గొడవపడ్డాడు. అనంతరం కులం పేరుతో దూషిస్తూ విచక్షణా రహితంగా దాడి చేశారు. దీంతో కాంత్రికుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలు రిమ్స్ తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ అరుణ జ్యోతి సిఐ మల్లి కార్జునరావు పర్యవేక్షణలో నిందితుడిపై ఎస్‌స్ఇ,ఎస్‌టి నమోదు చేశారు. నిందితుడు మణికంఠను కొట్లబజారులోని లక్ష్మీ నాని బాదం మిల్క్ సెంటర్ వద్ద అరెస్టు చేశారు. నిందితు వద్ద నుంచి దాడికి పాల్పడిన వివిధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో మైనర్‌పై కూడా వివిధ సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి ప్రసాదరావు

మాదకద్రవ్యాల మత్తులో యువత : డిఎస్‌పి


గంజాయి, మాదకద్రవ్యాల మత్తులో యువత గొడవలు దిగుతూ నేరాలకు పాల్పడుతూ తమ బంగారు జీవితాన్ని పాడు చేసుకుంటూన్నారని, అలాంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని డిఎస్‌పి ప్రసాదరావు తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్ధాలు విక్రయిస్తుంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.

ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక ఆసుపత్రుల స్థాయి నుంచి నేరుగా వంద పడకల స్థాయికి ఎంపికైన వాటిలో పాలకొండ, యర్రగొండపాలెం వైద్యశాలలేనన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పేదలు, గిరిజనులు ఉన్నందున 100 పడకల ఆవశ్యకత ఉందన్నారు. వైద్యశాలలో తల్లి బిడ్డల సంరక్షణ, మాతృమరణాలు, శిశు మరణాలు, రక్తహీనత, తదితర వాటికి చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ముస్కాన్ 92 శాతం రేటింగ్‌తో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏరియా వైద్యశాలకు గుర్తింపు లభించిందన్నారు. రూ.2లక్షలు రివార్డుగా అందిచినట్లు చెప్పారు. అలాగే కాయకల్ప అవార్డుకు ఎంపికై రూ.5 లక్షలు గెలుచుకున్నట్లు తెలిపారు. మార్చ్యురి విభాగం కూడా ఆధునీకరించినట్లు చెప్పారు. వైద్యశాలలో కాన్పు జరిగినా, సిజేరియన్ ఆపరేషన్ జరిగినా ప్రభుత్వం ఆసరా కింద రూ.5వేలు జమ చేస్తుందని తెలిపారు. అయితే వైద్యశాలకు వచ్చేటప్పుడు బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు తప్పకుండా తెచ్చుకోవాలన్నారు. ఏరియా వైద్యశాలను ఈ హాస్పటల్‌గా రిజిస్టర్ చేయబడినట్లు చెప్పారు. వైద్యశాలలో 17 మంది వైద్యులు, 24 మంది నర్సులు, నలుగురు హెడ్ నర్సులు, 96 మంది సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. ప్రతి గురువారం వైద్యశాలలో సదరన్ క్యాంపు నిర్వహించి వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు అందించేందుకు ఆర్థో వైద్య నిపుణురాలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యశాలకు వచ్చిన తర్వాత అన్ని రకాల పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలని తెలిపారు.


డాక్టర్ ఎం శ్రీనివాసరావు

ఉర్దూ డిఇగా షేక్ మొయినుద్దీన్

ప్రజాశక్తి-కంభం రూరల్

పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులు గుంటూరు ఆర్‌జెడి ఉత్తర్వుల మేరకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ రేంజ్ ఒంగోలు (ఉర్దూ డిఐ)గా షేక్ మొయినుద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి, పాఠశాల విద్య ప్రాంతీయ విద్యా సంచాలకులు విఎస్.సుబ్బారావును మెయినుద్దీన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెయినుద్దీన్ మాట్లాడుతూ జిల్లాలోని ఉర్దూ పాఠశాలల అభివద్ధికి తన వంతు కషి చేస్తానని ఆయన తెలిపారు.

లారీ హైడ్రాలిక్ కింద పడి క్లీనరు మృతి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ప్రమాదవశాత్తు లారీ హైడ్రాలిక్ జారిపడి లారీ క్లీనరు మతి చెందిన సంఘటన బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామపంచాయతీ శివారు బధిరుల ఆశ్రమ పాఠశాల వెనుక వైపు మామిడయ్య ఇసుక క్వారీల్లో గురువారం చోటుచేసుకుంది. వెదుళ్ళపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుక తరలిస్తున్న లారీ క్లీనరుగా ఏలూరు జిల్లా పోలవరం మండలం రేవులపాడు గ్రామానికి చెందిన వయ్యాడపు వెంకటేష్(23) పనిచేస్తున్నాడు. పైకి ఎత్తిన లారీ హైడ్రాలిక్ సాంకేతిక లోపంతో కిందకు దిగకపోవడంతో స్వల్ప మరమ్మతులు చేస్తున్న వెంకటేష్‌పై ఒక్కసారిగా హైడ్రాలిక్ జారిపడింది. దీంతో లారీ బాడీ, హైడ్రాలిక్ మధ్యలో వెంకటేష్ ఇరుక్కుని దుర్మరణం పాలయ్యాడు. సమాచారం అందుకున్న వెదుళ్ళపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెదుళ్లపల్లి ఎస్ఐ నాగశ్రీను తెలిపారు.


హైడ్రాలిక్ కింద ఉన్న మృతదేహం

ఐఒసి ఎదురుగా ఉన్న వెంచర్‌లో కన్ వర్షన్ పూర్తి

ప్రజాశక్తి - టంగుటూరు

మండలపరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన ఐఒసి ఎదురుగా ఉన్న 504 సర్వే నెంబరు లోని వెంచర్ కన్వర్షన్ ప్రక్రియ ఓ భాగం పూర్తిగా మిగిలిన రెండు భాగాలలో కన్వర్షన్ ప్రక్రియ జరుగుతున్నట్లు నిర్వాహకులు సుభాషిణి, ఎం రామకష్ణ తెలిపారు. ఐఒసి ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన వెంచర్ కు సంబంధించి గత మేలో డిఎన్ఎల్‌ఆర్‌సి 012300331856 ఐడి నెంబర్ ద్వారా వెంచర్ లోని ఓ భాగం కన్వర్షన్ పూర్తయినట్లు తెలిపారు. ప్రజాశక్తి దిన పత్రికలో ప్రచురితమైన "రెచ్చిపోతున్న రియల్ అక్రమార్కులు" కథనానికి వారు స్పందించి వెంచర్‌లోని మిగిలిన రెండు భాగాలలో కూడా కన్వర్షన్ ప్రక్రియ జరుగుతున్నట్లు గురువారం వారు వివరించారు.



జి-20 మాదిరి సదస్సు నిర్వహిస్తున్న విద్యార్థులు

పాఠశాలలో జి -20 మాదిరి సదస్సు

కంభం రూరల్ : మండలంలోని జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపి ఎన్జీసీ వారి ఆధ్వర్యంలో గురువారం యువమంతన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9, 10 తరగతులు చదువుతున్న 20 మంది విద్యార్థులు జి-20 సదస్సులోని 20 దేశాల అధ్యక్షులుగా వ్యవహరిస్తూ ఆయా దేశాలలోని భౌగోళిక స్వరూపాలను, ఆర్థిక స్థితిగతులను ఆవిష్కరించి, వాతావరణ మార్పులు, వాటివలన కలిగే ప్రమాదాలు, నివారణోపాయాలను గురించి చర్చించారు. విద్యార్థులు ఆయా దేశాల అధినాయకుల హావభావాలను అనుకరిస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గని వెంకటేశ్వర్లు, సైన్సు ఉపాధ్యాయులు బి. పిచ్చి రెడ్డి మార్గదర్శకంలో నిర్వహించిన జి-20మాదిరి సదస్సు ప్రపంచ దేశాల స్థితిగతులపై సమగ్ర అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గని. వెంకటేశ్వర్లు, ఎన్ జిసి క్లస్టర్ కో ఆర్డినేటర్ బి పిచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు జి కాంతారావు నాయక్, ఎం.శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతి ముఖ్యమైన ఆన్లైన్ కార్యక్రమాన్ని కుమారి. ఎ.లలిత, టి.శివ నిర్వహించారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు

'గురుకులం' విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఈ నెల 25,26,27 తేదీల్లో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నగరంలో జరిగే అండర్-19 జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని ఎంపికైందని ప్రిన్సిపాల్ పి వినీత తెలిపారు. గురువారం ప్రిన్సిపాల్ వినీత విలేకరులతో మాట్లాడుతూ తమ గురుకులం పాఠశాలలో విద్యను అభ్యసించే 8వ తరగతి విద్యార్థిని ఆర్ హాసిని ఎంపికైందని అన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1 నుంచి 20వ తేదీ వరకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే శిక్షణ శిబిరానికి హాసిని వెళ్లినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక అవటం పట్ల ప్రిన్సిపల్ వినీత, పిఈటి ఎం లక్ష్మి తిరుపతమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది హాసినిని అభినందించారు.

శరవేగంగా మెడికల్ కాలేజీ పనులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాపట్ల మెడికల్ కళాశాల నిర్మాణ పనులు శరవేగంగా కొన సాగుతున్నాయి. సుమారు 550 కోట్ల రూపాయల వ్యయంతో ఈ కళాశాలను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఫైల్ క్యాప్ పనులను బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతి ప్రారంభించారు. 1500 క్యూబిక్ మీటర్ల పనిని మూడు రోజుల పాటు పూర్తి చేయనున్నట్లు మెడికల్ కాలేజ్ కన్స్ట్రక్షన్ కంపెనీ మెగా వైస్ ప్రెసిడెంట్ షిరిడీ శ్రీనివాసరావు తెలియజేశారు. కోన మాట్లాడుతూ 2025-26 సంవత్సరాలకు బాపట్ల మెడికల్ కాలేజీలో తరగతులు ప్రారంభమయ్యేలా పనులు చేయాలన్నారు. 40 సంవత్సరాల క్రితం మాజీ గవర్నర్ కోన ప్రభాకర్‌రావు సూచనల మేరకు నేడు మెడికల్ కాలేజీని బాపట్ల ప్రాంతవాసులు చూడగలుగుతున్నారని అన్నారు. ఏపీఎంఐసి ఈఈ శ్రీధర్ ప్రసాద్ రావు, డిఈ భాగ్యలక్ష్మి, ఏఈ సతీష్ ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, డిపిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల నిర్వహణ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బేతపూడి గ్రామపంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎం మాణిక్యమ్మ, సర్పంచ్ ఏకుల కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ల వెంట ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి నిల్వ ఉన్న మురుగునీటి గుంటలను సరిచేసి ముమ్మరంగా బ్లీచింగ్ చల్లే కార్యక్రమం పెద్దఎత్తున చేపడుతున్నామని అన్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే కొనసాగుతోందని చెప్పారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి జ్వరాలపై ఆరా తీస్తున్నారని తెలియజేశారు.

తెలుగు సాహిత్యంలో ఆరుద్రది చెరగని ముద్ర

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

తెలుగు సాహిత్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన త్యాగమూర్తులలో ఆరుద్ర ఒకరని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ కొనియాడారు. గురువారం జరిగిన ఆరుద్ర 98వ జయంతి, రాజశ్రీ 89వ జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. దాదాపు 2,500 సినీ గీతాలు రచించి సాహిత్య ప్రియులను అలరించారన్నారు. ప్రజాకవి, వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుద్ర సాహిత్యం అందరికీ అర్థం అయ్యే రీతిలో ఉంటుందన్నారు. ఈ సభలో ఎన్ కృష్ణ డాక్టర్ వాకా గోపినాథ్, మర్రి మాల్యాద్రి రావు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రెంటాల మురళి, రాధాకృష్ణ, అవ్వారి వెంకటేశ్వర్లు తదితరులు ఆరుద్ర, రాజశ్రీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బాపట్ల స్పెషల్ అండ్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం బాపట్ల మండలం దరివాద కొత్తపాలెంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రూ.10 వేలు అపరాధ రుసుము విధించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో సీఐ సుంకర శ్రీనివాసులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై విచారణ జరపాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల జాబితా నుంచి మృతుల పేర్ల తొలగింపు సమయంలో విచారణ జరపాకే తొలగించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. అమర్తలూరు మండలం గోవాడ గ్రామం, కర్లపాలెం మండలంలోని బుద్దాం గ్రామాలలో జిల్లా కలెక్టరు గురువారం విస్తతంగా పర్యటించారు. మృతులు, శాశ్వత వలస, ఇతర కారణాలతో ఓటర్లను తొలగించే సమయంలో అధికారులు తప్పనిసరిగా పున్ణపరిశీలన చేయాలని కలెక్టరు ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మృతిచెందిన వారు, శాశ్వత వలసలు వెళ్లినవారు, ఒకే పేరు రెండు ప్రాంతాల్లో ప్రచురితమైన వారి గృహాలకు వెళ్లి ఆయన స్వయంగా విచారించారు. ఆ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి 11 గృహాలకు వెళ్లారు. సంబంధిత కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. మృతిచెందిన వారి మరణ ధృవీకరణ



అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలో మృతుల ఓట్ల తొలగింపు విషయమై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

పత్రాలను నిశితంగా పరిశీలించారు. శాశ్వతంగా వలస వెళ్లినవారు ఆ గ్రామాలను ఎప్పుడు విడిచి వెళ్లారు, ఎంత కాలం నుంచి ఇక్కడ నివాసం ఉండటం లేదో క్షేత్రస్థాయిలో కుటుంబ సభ్యులను, గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

బుద్దాం గ్రామంలోని కోడ్ నెం-93 అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేవలం ఐదుగురు చిన్నారులు ఉండడం, అంగన్‌వాడీ కార్యకర్త లేకపోవడంపై కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రతిరోజూ కోడిగుడ్లు, భోజనం తప్పనసరిగా ఇవ్వాలని ఆదేశించారు. రెండు కేంద్రాలను మిళితం చేసినప్పటికీ ఐదుగురు పిల్లలే ఉండడం ఏమిటని అంగన్‌వాడీ ఆయాను ప్రశ్నించారు. తక్షణమే విచారించి నివేదిక పంపాలని ఆర్‌డిఓను ఆదేశించారు.

ఆయన వెంట గుంటూరు జెడ్‌పి సిఇఓ జి మోహన్‌రావు, బాపట్ల ఆర్‌డిఓ జి రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, తహశీల్దార్ కేశవనారాయణ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ధనలక్ష్మి

విఓఎల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-బాపట్ల

వివోఏల సమస్యల పరిష్కారానికి ఈ నెల 5న జిల్లా పిడి కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని విఓవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం బాపట్ల సిఐటియు కార్యాలయంలో వివోఏల జిల్లా సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి టి పుణ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో 28 వేల మంది వెలుగులో పనిచేస్తున్న వివోఏలకు మూడేళ్ల కాలపరిమితి జీవని వెంటనే రద్దు చేయాలన్నారు. వివోఏలకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. వివోఏలకు సంబంధం లేని పనులను చేయించరాదన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు జ్యోతి కృష్ణకుమారి, శ్రీలక్ష్మి, చిట్టెమ్మ, పద్మ సిఐటియు నాయకులు సిహెచ్ మజుందార్, జె శామ్యూల్ పాల్గొన్నారు.

2న బాపట్లలో పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: ఈ నెల రెండో తేదీన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బాపట్ల పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు జరుగుతాయని, జనసేన దివ్యాంగుల జన సైనికుడు ఆదిశేషు ప్రకటించారు. గురువారం బాపట్లలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు సంకకర్రలు, ట్రై సైకిలు, వీల్ చైర్స్, ట్రిక్స్, చెవిటి, మూగ మిషన్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దివ్యాంగులైన తమను గుర్తించి దివ్యాంగుల క్రీడలకు జనవాణి కార్యక్రమాల్లో ఆర్థికంగా సహాయం చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మర్‌శెట్టి మురళీకృష్ణ, కంది వెంకటరెడ్డి, గంట నాగమల్లేశ్వరరావు, షేక్ సుభాని, వీర్రాజు, షేక్ కరీం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా

సిపిఎం సంతకాల సేకరణ

ప్రజాశక్తి-బాపట్ల

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం బాపట్ల పట్టణం ఉప్పరపాలెం శాఖ ఆధ్వర్యంలో గురువారం బాపట్ల పట్టణం 7వ వార్డులో కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ అనంతరం పట్టణంలోని 4వ సచివాలయంలో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. సెప్టెంబర్ 4 వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ



సచివాలయంలో విజ్ఞాపన పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ఉప్పరపాలెం శాఖ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని, పార్టీ సీనియర్ నాయకులు వై భాస్కర రావు, పార్టీ నాయకులు రాజు, వెంకారెడ్డి, రంగారెడ్డి, పిట్టు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రెండోరోజూ దస్తావేజు లేఖరుల సమ్మె

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ సమ్మె రెండో రోజు కొనసాగింది. గురువారం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు కారుమూరి నారాయణరావు అలియాస్ బుజ్జి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద లేఖరులు బైఠాయించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేందుకు అవకాశం లేనివిధంగా గేటుకు అడ్డంగా బైఠాయించి పెన్‌డౌన్ సమ్మె చేశారు. సమ్మెలో పాల్గొన్న వారిలో ఉపాధ్యక్షులు బిక్క పోతురాజు, కార్యదర్శి తమ్ముడి కొండలరావు, కోశాధికారి విగ్రహాల సాయి శ్రీనివాసరావు, మాణిక్యాలరావు, కాకర్ల సాయికృష్ణ, పొన్నూరు



సమ్మె చేస్తున్న దస్తావేజు లేఖరులు

శ్రీనివాసరావు, ఉప్పాల పూర్ణ, గండికోట రాజ్ కుమార్, నూనె శ్రీనివాసరావు, కారుమూరి చంద్ర, కామినేని ప్రసాద్, మరుప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, కె అశోక్‌రెడ్డి, సంతోష్, కాకి రాము, గాదె గోపి, మున్నం శివారెడ్డి పాల్గొన్నారు.

'యువగళం' సంఘీభావానికి అపూర్వ స్పందన

ప్రజాశక్తి-బాపట్ల

నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా బాపట్లలో అపూర్వ స్పందన లభించింది. గురువారం బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పార్టీ కార్యకర్తలతో ప్రారంభమైన భారీ ర్యాలీ పురవీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించడమే లక్ష్యంగా జన ప్రభంజనంతో సాగుతున్న నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా



బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూసి వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు మొదలైందన్నారు. లోకేష్ గారు అడుగుపెట్టిన ప్రతి నియోజకవర్గంలో ప్రజలు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి లోకేశ్ మద్దతు పలకడం పట్ల ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతోందన్నారు. మహిళలు మంగళహారతులు పడుతూ స్వాగతం పలకడం పార్టీ మీద వారి ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తురక వీరస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్, పట్టణ, మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగు యువత నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, తెలుగు మహిళ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండవ రోజూ దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యర్రగొండపాలెం పట్టణంలోని దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ కార్యక్రమాన్ని గురువారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు యక్కలి బాల మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రేమ్ 2.0 వల్ల దస్తావేజు లేఖర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీని వల్ల యర్రగొండపాలెంలో 50 మంది ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దూర దష్టితో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు తాళ్లపల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఊట్ల సుబ్బారావు, కుర్రా మల్లిఖార్జునరావు, యక్కలి ప్రసాద్, కొప్పర్తి కొండారెడ్డి, సయ్యద్ రెహమాన్, చక్కిలం నాగరాజు, లింగమల్లు రామచంద్రమూర్తి, స్టాంప్ వెండర్ దొంతా బాబురావు తదితరులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెంలో నిరసన తెలయిజేస్తున్న దస్తావేజులేకర్లు

మార్కాపురం రూరల్ : ప్రజల ఆస్తులకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలైన డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని పూర్తిగా ఆన్లైన్ విధానంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సన్నాహక ఏర్పాట్లు ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని మార్కాపురం దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు టివి సుబ్బారావు, స్టార్ మస్తాన్‌లు పేర్కొన్నారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో దస్తావేజు లేఖరులు స్టాంప్ వెండర్స్, డిటిపి ఆపరేటర్లు చేపట్టిన పెన్‌డౌన్ నిరసన ప్రదర్శన గురువారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ సాఫ్ట్‌వేర్‌ను ఇప్పటికే రూపొందించటం జరిగిందని ఈ సాఫ్ట్‌వేర్‌ను రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌కు అనుసంధానం చేసి కక్షిదారుల జీవితాలతో చెలగాటమడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్డు ప్రైమ్ 2ఓ సాఫ్ట్‌వేర్‌ను నిలుపుదల చేయాలని అలాగే దస్తావేజు లేఖర్లలకు లైసెన్స్‌లు మంజూరు చేసి ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండ జీవిస్తూన్న లేఖర్లలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పీరా, సీనియర్ దస్తావేజు లేఖరులు భూదాల మోహన్‌రావు, షేక్ జహీర్‌రాజ్, పిన్నక వెంకట సుబ్బయ్య, పిన్నక శివాయాదవ్, షేక్ మున్వర్, ఐ.కిరణ్‌కుమార్, షేక్‌నాసర్ సాహెబ్, షేక్ యాసిన్ అహ్మద్, గోగిరెడ్డి కుమారస్వామి రెడ్డి, షేక్ ఫయాజ్, ఏ.సీతారెడ్డి, గోరంట్ల చిన్నరామిరెడ్డి, నరసింహ, మల్లెబోయిన శ్రీనివాసులు, ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, మణిశర్మ, అశోక్, పుప్పల దేవానందరావు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల నూతన కమిటీ ఎన్నిక

మార్కాపురం దస్తావేజు లేఖర్ల సంఘం నూతన కమిటీ ఎన్నికను గురువారం సాయంత్రం స్థానిక సబ్ రిజిస్ట్రర్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ హుస్సేన్ పీరా, ఉపాధ్యక్షుడిగా తాళ్ళపల్లి సుబ్బారావు, గౌరవ అధ్యక్షులుగా పిన్నిక వెంకట సుబ్బయ్య, గోరంట్ల చిన్నరామిరెడ్డి, కార్యదర్శులుగా బూదాల మోహన్, పిన్నిక శివయాదవ్, షేక్ మున్వర్, సహాయ కార్యదర్శులుగా షేక్ అస్లాం బాష, ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, కోశాధికారులుగా ఇనుపకోళ్ళ కిరణ్, అన్నపురెడ్డి సీతారామిరెడ్డి, గౌరవ సలహాదారులు స్టార్ మస్తాన్ వలి, షేక్ అలీషా జహీర్, మణిశర్మ, అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షలు సయ్యద్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ దస్తావేజు లేఖర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి వాటిని పరిష్కరానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని దుశ్శావాలు, పూలమాలతో దస్తావేజు లేఖర్లు ఘనంగా సత్కరించారు.

నిత్యావసరాల ధరలను అరికట్టాలని..
సచివాలయాల వద్ద నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, గ్యాస్ ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని 21 సచివాలయాల వద్ద గురువారం నిరసన తెలిపారు. ప్రజా సమస్యలపై సచివాలయాలలో అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల బియ్యం, కందిపప్పు, నూనె, గ్యాస్ ధరలు పెరిగాయని చెప్పారు. తొమ్మిదిరకాల నిత్యావసర సరుకులు రేషన్ షాపుల్లో ఇవ్వడం లేదన్నారు. బియ్యం తప్ప ఇతర ఏమి రేషన్ షాపుల్లో ఇవ్వడం లేదని చెప్పారు. ధరలను అరికట్టాలంటే ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను అందించాల్సిన అవసరం ఉందన్నారు. కూరగాయలను రైతు బజార్ల ద్వారా సబ్సిడీపై అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 చేసి ఇప్పుడు రూ.200 తగ్గించడం సిగ్గుచేటన్నారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.800 తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ఎనిమిది సార్లు పెంచిందన్నారు. ట్రూఆఫ్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు అధికంగా ఉన్నాయని చెప్పారు.



సచివాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజల నుంచి అధికంగా వసూలు చేస్తున్న చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసి బస్సు చార్జీలను తగ్గించాలని కోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగ సమస్య తీవ్ర మవుతోందన్నారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి.హుస్సేన్, అత్తింటి శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, టి.మహేష్, కొమ్ము శ్యామ్, దారా వెంకటేశ్వర్లు, శాఖా కార్యదర్శులు ఎస్‌కె.పీరు, టి.సురేష్, ఎం.సుబ్బారెడ్డి, ఎ.లక్ష్మీనారాయణ, బి. భావన్నారాయణ, కె.వంశీధర్, భూలక్ష్మి, ధర్నాసి శ్రీనివాసులు, రాజారావు, ధర్నాసి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్ర పూర్వవైభవం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-కొండపి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ వైభవం చూడాలన్న ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని మండల మహిళా అధ్యక్షురాలు బొద్దులూరి ప్రసన్నలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పెరిదేపి గ్రామంలో తెలుగు మహిళలు ఇంటింటికి తిరిగి మహాశక్తి పథకంపై ప్రచారం చేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే ఒక్క టిడిపి ప్రభుత్వంలో తప్ప ఇప్పుడున్న ప్రభుత్వంలో ఒక్క పనికూడా చేసిన ధాఖలాలు లేవన్నారు. టిడిపితోనే భవిష్యత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి మాజి ఎంపిపి దేపూరి రత్తమ్మ, తెలుగు మహిళా నాయకులు కొత్తా మంగమ్మ, టిడిపి కొండపి నియోజకవర్గ పరిశీలకులు స్వాములు, పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమందనాయుడు, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, దామా మురళి, గుండపనేని రామూర్తినాయుడు, రావిపాటి వెంకటరావు, సుదాకర్, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మండలంలోని టిడిపి నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాగుంట కుటుంబానికి పార్టీ మద్దతుగా నిలవాలి

- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మాగుంట కుటుంబం నలబైయాభై ఏళ్ల నుంచి లిక్కర్ వ్యాపారంలో ఉంది. కావాలనే ఆకుటుంబాన్ని ఇరికించే కుట్ర చేస్తున్నారు. సంబంధం లేకుండానే మాగుంట రాఘవరెడ్డిని లిక్కర్ స్కాంలోకి లాగారు. ఇలాంటప్పుడు ఆయనకు పార్టీ అండగా నిలవాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈనేపథ్యంలో గురువారం ఆయన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. కొద్దిసేపు బాలినేని శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి తాజా పరిణామాలపై చర్చించుకున్నారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాగుంట కుటుంబం జిల్లాకు ఎంతో సేవచేస్తుందన్నారు. మున్ముందు కూడా వారి సేవలు జిల్లాకు అవసరమని వివరించారు. మాగుంట రాఘవరెడ్డి వారి కుటుంబం నుంచి రాజకీయంగా సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

అందరివాడు 'మాల్యాద్రి'

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

విధి నిర్వహణలో మంచి మనిషిగా, అందరివాడిగా మాల్యాద్రి గుర్తింపు తెచ్చుకున్నాడని పలువురు వక్తలు కొనియాడారు. ఒంగోలు నగరపాలక సంస్థ ఇంజినీర్ కె. మాల్యాద్రి స్వచ్ఛంద పదవీ విరమణ సభ గురువారం రాత్రి ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత ,కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు ,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ఇంజినీరుగా మాల్యాద్రి అందించిన సేవలను పలువురు కొనియాడారు. సభానంతరం మాల్యాద్రిని ఘనంగా సన్మానించారు.



మాట్లాడుతున్న కమీషనర్ వెంకటేశ్వరరావు



హనీ బార్జర్ అనే అరుదైన జంతువు

నల్లమలలో అరుదైన 'హనీ బార్జర్'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దోర్నాల శ్రీశైలం పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో హనీ బార్జర్ అనే అరుదైన జంతువును గుర్తించినట్లు రేంజ్ అధికారి విశేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ జంతువు పులులపై, క్రూర జంతువులపై సైతం పోరాడే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటుందని ఆయన తెలిపారు. అరుదుగా ఉండే ఈ జంతువు మందమైన చర్మాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.

వల్లూరమ్మ దేవస్థానంలో ఎంపీ మాగుంట ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని శ్రీ వల్లూరమ్మ దేవస్థానంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండలంలోని వల్లూరు గ్రామంలో వల్లూరమ్మ దేవస్థానానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు దేవస్థానం పాలకవర్గం, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిధులను దేవస్థానంలో వల్లూరమ్మ దర్శనం తరువాత ఆవరణలో వారిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కొండపి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై వరికూటి అశోక్ బాబుతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వాహణాధికారి బద్దెపురి రమేష్, పాలకవర్గం చైర్మన్ కాలే శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నాయకులు కుందం హనుమారెడ్డి, తక్కెళ్ళపాటి సుధాకర్, ఢాకా పిచ్చిరెడ్డి, అర్చక స్వాములు, దేవస్థానం కార్యాలయ సిబ్బంది, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సాగు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండలంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ పకతి వ్యవసాయ సాగు ఏ విధంగా అమలు జరుగుతుందో తెలుసుకోవడం కోసం గుజరాత్ గవర్నర్ కార్యాలయం నుంచి వచ్చిన టీం సభ్యులు కొత్తపట్నం మండలంలోని పాదర్తి గ్రామంలో ఉన్న దద్దాల రామారావు ప్రకతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది గుజరాత్ టీం సభ్యులు అందరకీ బీజామతం, ఘనజీవామతం, ద్రవ జీవామతం, చేప బెల్లం ద్రావణం, బ్రహ్మాస్త్రం, విత్తన గుళికలు తయారీ విధానాన్ని డెమో తయారు చేసి చూపించారు. అదే విధంగా నాటారు ఆంజనేయులు పొలం లోవేసిన ఏటియం మోడల్‌నీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, రీజనల్ కోఆర్డినేటర్ వెంకటరావ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, నరసింహులు, రెడ్డిప్ప, ప్రకతి వ్యవసాయ సిబ్బంది, రైతులు హాజరయ్యారు.

బాలినేని ఇంట రాఖీ పండుగ సందడి

ఒంగోలు సబర్బన్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంట్లో గురువారం సందడి నెలకొంది. ఆపార్టీకి చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు బాలినేని శ్రీనివాసరెడ్డికి రాఖీ కట్టారు. బాలినేని శ్రీనివాసరెడ్డి మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. బాలినేనికి రాఖీ కట్టేందుకు మహిళా కార్యకర్తలు తరలిరావడంతో బాలినేని నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

పెండిగ్ కేసులను పరిష్కరించాలి : ఎస్‌పి జిందాల్

ప్రజాశక్తి - రేపల్లె

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, వాటిని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. స్టేషన్ పరిసరాలను, ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది విశ్రాంతి గదులు, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలిం చారు. సచివాలయ మహిళ పోలీసులు, పోలీస్ సిబ్బందితో సమావేశమైనారు. సిబ్బంది శాఖాపరమైన సమస్య లను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాల గురించి, సీసీ కెమెరాల అవశ్యకతను గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్వతహాగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. పోలీస్ సిబ్బంది దత్తత గ్రామాలను సందర్శిస్తూ వుండాలని అన్నారు. వృత్తినైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులు సత్వరం పరిష్కరించాలని చెప్పారు. మహిళలు, మైనర్ బాలికలపై నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇటీవల రేపల్లె రైల్వే స్టేషన్‌లో జరిగిన హత్యా చార కేసును వేగవంతంగా దర్యాప్తు చేయించి, నేరస్థులకు సంవత్సర కాలంలోనే 20సంవత్సరాలు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఎస్పీని స్థానిక మహిళా సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. తనిఖీలో రేపల్లె డిఎస్‌పి టి మురళీకృష్ణ, ఇన్స్పెక్టర్ ఎం నజీర్‌బేగ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, సిసి హరికృష్ణ పాల్గొన్నారు.

ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు


సిబ్బందిని పరామర్శిస్తున్న ఎస్‌పి

ఆరోగ్యం కాపాడుకొనే విషయంలో నిర్లక్ష్యం వహించవద్దునని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ సిబ్బందికి సూచించారు. డిఎస్పి టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిదిలోని పోలీస్ సిబ్బందికి మణిపాల్ హాస్పిటల్ వైద్య బృందంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. శిక్షణ సమయంలో పోలీస్ సిబ్బంది చాలా దృఢంగా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కానీ విధుల్లోకి వచ్చేసరికి కొంతకాలం గడిచిన తర్వాత చాలామందికి పని ఒత్తిడి వలన అనేక రకాలైన అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నారై డాక్టర్ దేవ భక్తుని రమాదేవి ఇచ్చిన విరాళంతో రెడ్ క్రాస్ సొసైటీ కొనుగోలు చేసిన బ్లడ్ బ్యాంక్ రిఫ్రిజిరేటర్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రంలో డిఎస్పి టి మురళీకృష్ణ, ఎస్బి ఇన్స్‌పెక్టర్ ఎ శ్రీనివాస్, సిఐ ఎం నజీర్ బేగ్. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య. విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వైద్యబృంధం పాల్గొన్నారు.


ఓటర్లను విచారిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

మృతుల ఓట్లపై విచారణ

ప్రజాశక్తి - చెరుకుపల్లి (అమర్తలూరు)

నూతన ఓటర్ల జాబితా 2024 అత్యంత పకడ్బందీగా రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష తెలిపారు. అమర్తలూరు మండలంలోని గోవాడ గ్రామంలో చనిపోయిన ఓటర్ల జాబితా వివరాలను ఆయన గ్రామంలో పర్యటించి తనిఖీ చేశారు. బూత్ లెవెల్ అధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని ఓటర్ల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సీఈఓ, డిప్యూటీ తహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

85మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - పర్చూరు

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బిఎఆర్, టిఎ జూనియర్ కాలేజ్ ఆవరణలో నిర్వహించిన జాబ్ మేళాకు 342మంది అభ్యర్ధులు హాజరయ్యారు. వీరిలో 85మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ తమ్మాజీరావు తెలిపారు. జాబ్ మేళాకు అపెక్స్ సాఫ్ట్వారే సొల్యూషన్, మాల్ టెక్ సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్, హెటేరో డ్రగ్స్, ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, ఐసిఐసిఐ, సిఇ టిసి రెన్యూబుల్ ఎనర్జీ (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, అమర రాజా బ్యాటరీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఫస్ట్ సోర్స్, హీరో మోటో కార్ప్ వంటి 11 కంపెనీలకు పైగా కంపెనీలు హాజరు అయ్యాయన్నారు. అర్హులైన వారికి విద్యార్హతను బట్టి రూ.10వేల నుండి రూ.35వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి రాజారావు, యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంది, మల్లీశ్వరి, ఏపిఎస్ఎస్‌డిసి ప్లేసెమెంట్ ఎగ్జిక్యూటివ్ నాగవెంకట్, కళాశాల ప్రిన్సిపల్ ఈ చింపారెడ్డి, సిహెచ్ రవి కిరణ్, ఎడిఎస్‌డిఇ, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ నిర్మాణానికి ఎంపీ నిధులు

ప్రజాశక్తి - కారంచేడు


ఎంపి సురేష్‌తో గ్రామస్తులు

మండలంలోని జరుబుల వారిపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు నిర్మాణానికి రూ.5లక్షల నిధులు బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మంజూరు చేశారు. ఎమ్మార్పిఎస్ నాయకులు, వైసిపి ఎస్సీ సెల్ నాయకులు తిరుమల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక 5వ వార్డు సభ్యులు బుర్రి కృష్ణయ్యతో కలిసి పలువురు ఉద్దండరాయినిపాలెంలోని ఎంపీ నివాసంలో కలిశారు. గ్రామ సమస్యలను ఎంపీకి వివరించారు. దీంతో ఎస్సీ కాలనీలో సైడ్ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుర్రి పుష్పరాజు, కోట అనిల్, ఉసిరిపాటి సామ్యూల్, గోపి, బుర్రి నాగరాజు, పాలపర్తి అంజయ్య, తమ్మలూరి చిన్నబ్బాయి, సుబ్బారావు ఉన్నారు.

సంఘీభావ పాదయాత్ర

ప్రజాశక్తి - నగరం

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 200రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ నగరం మండలంలో సంఘీబావ పాదయాత్ర నిర్వహించారు. మంత్రిపాలెంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం టిడిపి కార్యకర్తలతో కలసి సజ్జవారిపాలెం వరకు లోకేష్ పాదయాత్రకు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో టిడిపి మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజి జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ, దండమూడి ధరణ్ పాల్గొన్నారు.

అధిక ధరలు అదుపుచేయాలని సిపిఎం సమరభేరి

ప్రజాశక్తి - రేపల్లె

అధిక ధరలు తగ్గించాలని సీపీఎం సమరభేరి పట్టణంలో గురువారం నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల ధరలు పెరుగు తున్నాయని అన్నారు. రాష్ట్రంలో నూతన విద్యుత్ పాలసీకి లోబడి విద్యుత్ ఛార్జీలు పెంచుతూన్నారని అన్నారు. రూ.400 ఉన్న గ్యాస్‌ను రూ.1200కు పెంచి రూ.200 తగ్గించి ప్రచారం చేసుకోవడం ప్రజలను మోసం చేయ డమేనని అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే సిలిండర్ రూ.400కి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయ కులు కె ఆశీర్వాదం, కె రమేష్, డి బాబురావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

అద్దంకి : అధిక ధరలు, పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహి స్తున్న సమరభేరి కార్యక్రమం అద్దంకి


మార్టూరులో సిపిఎం కరపత్రాలు పంపిణీ

అభ్యుదయ నగర్, కాలవకట్ట, కట్టకింద పాలెం ప్రాంతాలలో నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు స్థానిక ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామని తెలిపారు.

కొల్లూరు : ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజల జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్న పాలక ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ కోరారు. ప్రజల సమస్యలపై ఈనెల 4న తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ప్రజలు హాజరు కావాలని కోరారు. సిపిఎం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, బిఎల్‌కె ప్రసాద్, పి నాగమల్లేశ్వరరావు, వాగోలు ఏసు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని ఐలవరంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరీ కరపత్రాలు గురువారం పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు మురుగుడు సత్య నారాయణ, తోకల బసవయ్య, దీపాల సత్యనారాయణ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధా నాలను నిరసిస్తూ సిపిఎం సమరభేరిలో ప్రజలు పాల్గొనాలని సిపిఎం బాపట్ల జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు కోరారు. సిపిఎం నాయకులు ఎనికపాటి రాంబాబు, బి సూరిబాబు, మొగల్ ఇబ్రహీం పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

బాల్య వివాహాలను అరికట్టాలని ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి పద్మావతి కోరారు. స్థానిక ఐసిడిఎస్ సమావేశ హాలులో చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లి చేసుకుని తల్లులుగా మారితే అనా రోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. తల్లి, బిడ్డ మరణాలు తగ్గించేందుకు బాల్య వివాహాలు అరికట్టాలని అన్నారు. అందుకు వెబ్ పోర్టల్ ద్వారా ఫిర్యదు చేయవచ్చని తెలిపారు. జాతీయ కుటుంబ సంక్షేమ శాఖ అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో బాల్య వివాహాలు సగటు 29.3శాతం ఉండగా ఉమ్మడి అనంతపురంలో 18ఏళ్లలోపు 37.3 శాతం, ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలో 36.3శాతం ఉందని తెలిపారు. 13.6 శాతం గర్భం దాలచ్చడం విచారకరమని అన్నారు. 2022-23వ సంవత్సరంలో రాష్ట్రంలో 8,13,901మంది గర్భం దాల్చితే వారిలో 18ఏళ్లలోపు 51,414 మంది (6.32 శాతం) ఉన్నట్లు తెలిపారు.

కమిషన్ ఆగ్రహం : సమావేశానికి ఆలస్యంగా వచ్చిన అధికారులు, గైరహాజరైన వారిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ద్వారా మెమో ఇవ్వాలని సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ, జిల్లా ఇన్చార్జి పిడి కె ఉమా, ఎంపీడీవో కె నేతాజీ, ఎంఈఓ సుబ్బయ్య, ఎంఈఓ-2 పురుషోత్తం, డిసిపిఓ దినేష్, జిల్లా ఇమినైజేషన్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డాక్టర్లు ఎస్‌హెచ్ సాంసన్, ఏఎల్ఓ రామకృష్ణ, డిసిపియు ఎస్‌డబ్ల్యు పురుషోత్తం, సాడ్ ఎన్జీవో లక్ష్మి పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రజలు సుభిక్షం : ఎంపీ మోపిదేవి

ప్రజాశక్తి - నగరం

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని చిన్నమట్లపూడిలో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు.


గడప గడప కార్యమ్రంలో మోపిదేవి

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నమట్లపూడి ఫకీరయ్యపాలేనికి చెందిన ప్రజలు స్మశానవాటికకు దారి కావాలని కోరారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా దారి పనులు ప్రారంభించాలని ఎంపీ మోపిదేవి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీ కృష్ణయ్య, సర్పంచ్ గుల్జార్ గాలిబ్, ఎంపిటిసి కరీమ్, ఆలిబండా, కరిముల్లా పాల్గొన్నారు.


వివాహవేడుకల్లో ఎంఎల్ఎ గొట్టిపాటి రవి

శుభకార్యాలలో గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

న్యాయవాది రావి హజరత్తయ్య నూతన గృహప్రవేశంకు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. పట్టణంలోని కొత్త పసుమర్తిపాలెంలో పసుమర్తి వెంకయ్య, సరళ కుమారుని వివాహానికి హాజరై వరుడు కోటేశ్వరరావును ఆశీర్వదించారు. పట్టణానికి చెందిన సంఘ సేవకులు, నేత్రదాన ప్రోత్సాహకుడు చల్లా కాశయ్య కాలం చేయగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాశయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. గుండెపోటుతో హఠాన్మరణం చెందిన నర్రా సుబ్బారావు (డీలర్) మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.


గుంటలు పూడ్చుతున్న కార్మికులు

గుంటలకు మరమ్మతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పడిన గుంటలను పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో గురువారం పూడిపించారు. చెరుకుపల్లి, రేపల్లె, వెల్లటూరు, తెనాలి ప్రాంతాలకు వెళ్లే వాహనచోదకులు గుంటలతో అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో గుంటలు కనిపించక ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. గుంటలు పూడ్చడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సలీం, వైసీపీ నాయకులు పి అరుణశాస్త్రి, శ్రీనివాసరావు ఉన్నారు.

దళిత సర్పంచినైనందునే కొందరు పాలకవర్గ సభ్యులతో కలిసి తనకు తెలియకుండా కార్యదర్శి కోట శ్రీనివాసరావు వివిధ పనులు చేస్తున్నారని సర్పంచి ధారా రవికిరణ్మయి ఆరోపించారు. కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలతో గ్రామంలో పాలన గాడి తప్పిందని అన్నారు.


తేజను ఆశీర్వదిస్తున్న కృష్ణచైతన్య

చిన్నారికి ఆశీర్వాదం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో గోగినేని వెంకట రామాంజనేయులు కుమారుడు మోహిత్ తేజ (నాని) నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై ఎపి శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, అద్దంకి వైసీపీ ఇంచార్జి బాచిన కృష్ణచైతన్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షులు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జడ్పీటీసీ చింతల అంజలి శ్రీనివాస్, మాదాల శివనారాయణ, నరేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.


గొట్టిపాటికి రాఖీ కడుతున్న మహిళలు

గొట్టిపాటికి రాఖీలు కట్టిన మహిళలు

ప్రజాశక్తి - అద్దంకి

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్‌కు టిడిపి సమావేశం లో 15వ వార్డు టిడిపి కౌన్సిలర్ అంకం తేజస్విని, తెలుగు మహిళ పట్టణ అధ్యక్షురా లు పిన్నింటి శ్రీదేవి, జె.పంగులూరు తెలుగు మహిళ అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకట రత్న కుమారి, తదితరులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పసుపు కుంకుమ అందించి వారిని ఆశీర్వదించారు.


సర్పంచిని పరామర్శిస్తున్న మోపిదేవి

ఎంపీ మోపిదేవి ఔదార్యం

ప్రజాశక్తి - నగరం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు పెదపట్లపూడి పంచాయతీలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పెద మట్లపూడి సర్పంచ్ లుక్కా వెంకటేశ్వరరావు (బాపయ్య) స్వల్ప అస్వస్థత గురయ్యారు. వెంటనే మోపిదేవి తన సొంత వాహనంలో గుంటూరు లలిత హాస్పిటల్ పంపించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అంతేకాకుండా బుధవారం సాయంత్రం స్వయంగా తానే హాస్పటల్‌కు వెళ్లి వెంకటేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.


బాబుల్లాను అభినందిస్తున్న ఆమంచి

బాబుల్లాకు అభినందన

ఇంకొల్లు రూరల్ : వైసిపి బాపట్ల జిల్లా కార్యదర్శిగా ఇంకొల్లుకు చెందిన షేక్ బాబుల్లా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ బాబుల్లాను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బండారు ప్రభాకర్‌రావు, డాక్టర్ షేక్ ఉస్మాన్ ఆలీ, ధనుంజయరాజు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు. డ్రగ్స్, అత్యాచారాలను అరికడదాం, మానవ త్వాన్ని సాటుదాం అనే నినాదంతో తయారు చేసిన రాఖీలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఉడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావుతోపాటు మండలంలోని విద్యాసంస్థల ప్రముఖులకు రాఖీలను కట్టి మహిళలు, చిన్నారులకు అండగా ఉండాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మెరుగు నాగార్జున మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకున్న రోజుల్లో విద్యార్థి సంఘాల్లో పనిచేసిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఎస్ఎఫ్ఐ వంటి సంఘాల్లో పని చేయడంతో పాటు చదువుల్లో కూడా ముందుండాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల గర్ల్స్ కన్వీనర్ స్రవంతి, బాపట్ల జిల్లా అధ్యక్షులు మనోజ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వరుణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొనిగల సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు భాగ్యశ్రీ, యమున, శివ, నందిని, ప్రసన్న పాల్గొన్నారు.


విద్యార్థినిలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

ఎడాపెడా విద్యుత్ కోతలు - అంధకారంలో పల్లెలు

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని వివిధ ప్రాంతాల్లో రాత్రి సమయంలో విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బల్లికురవ, అంబడిపూడి, గుంటుపల్లి, కొత్తపాలెం, వల్లాపల్లి, నక్క బొక్కలపాడు తదితర ప్రాంతాల్లో రాత్రి గంటల నుండి తెల్లవార మూడు, నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారు. బల్లికురవ, వల్లాపల్లి, కొప్పెరపాడు, కెవి పాలెం, వేమవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిబ్బందిని విద్యుత్ సరఫరా ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించగా విద్యుత్ ఏఈ ఎల్లయ్య, లైన్ మ్యాన్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారని, తాము ఏమి చేయాలంటూ సబ్ స్టేషన్‌లో డ్యూటీలో ఉన్న సిబ్బంది చెబుతున్నారు. సబ్ స్టేషన్ ఆఫీసులో కరెంట్ ఉంది కదా గ్రామాలకు ఎందుకు ఇవ్వరని అడిగినందుకు కొన్ని సబ్ స్టేషన్ల డ్యూటీలో ఉన్న అధికారులు కరెంటు ఎప్పుడు వస్తుందని అడిగినందుకు ప్రజలను ఇష్టమొచ్చినట్టుగా దురుసుగా మాట్లాడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికారులైతే అసలు కరెంటు ఇవ్వం ఏమి చేయగలరని ప్రశ్నించడం ప్రజలను విస్మయానికి గురిచేసింది. చేతనైనది చేసుకోమని ప్రజలను హెచ్చరించడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలుపుతుంది. ఎవరికి చెప్పుకోవాలో తెలియక 100కు ఫోన్ చేస్తున్నారు. రాత్రి 10తర్వాత అదికూడా స్పందించడంలేదని చెబుతున్నారు. కరెంటు లేకపోవడంతో దోమలు, ఉక్కపోతతో పిల్లలు, బాలింతలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో అధికారులు విద్యుత్ కోతలు నివారించాలని కోరుతున్నారు.

టిడిపి నేతల పోరుబాట

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి చేపట్టిన పోరుబాట గురువారం భట్టిప్రోలు విటలేశ్వర్ నగర్ కాలనీలో కొనసాగింది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుకుంట్ల సాయిబాబా మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారులు ఎన్నికల కోడ్ రావడంతో ఆనాడు అర్ధాంతరంగా నిలిచి పోయాయని అన్నారు. అప్పటికే కాలనీలో సిసి రహదారుల నిర్మాణానికి లక్షల నిధులు మంజూరు అయి ఉన్నాయని, ఓట్ల కోసం ఇంటింటికి తిరిగి ఓట్లు వేయించుకున్న నేటి మంత్రి మెరుగ


రోడ్ల దుస్థితిని చూపుతున్న సాయిబాబు

నాగార్జున గెలిచిన అనంతరం కాలనీ విస్మరించారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.20లక్షతో నాలుగు అడుగులు మెరక తోలించామని అన్నారు. అప్పటి ఎంఎల్ఎ నక్క ఆనందబాబు చొరవతో రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. అప్పటివరకు ఖాళీగా ఉన్న ప్రాంతంలో ఒక్కొక్కరు వచ్చి చేరడంతో కాలనీ రూప మారిందని అన్నారు. ఇప్పుడు వర్షపు నీటితో నిండిపోతుంటే కనీసం మట్టితోలే పనికూడా చేయడంలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారానికి వచ్చిన వెంటనే కాలనీ అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఆదిన బసవన్నయ్య, బట్టు మల్లికార్జునరావు, ఎడ్ల జయశీలరావు, కనపర్తి సుందర్రావు, జంగం సాంసన్, సిరాజుద్దీన్ ఉన్నారు.

కొనసాగిన దస్తావేఖర్ల సమ్మె

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన కార్డు ప్రైమ్ 2.0 నిరశిస్తూ దస్తావేజు లేఖరులు రెండో రోజు సమ్మె నిర్వహించారు. గత రెండు రోజులుగా సమ్మె జరుగుతుండటంతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రిజి స్ట్రేషన్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమ్మెలో దస్తావేజు లేఖర్లు, డిటిపి ఆపరేటర్లు, స్టాంపు వెండర్లు, రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు తానికొండ ఎలియాజరు, అమ్మనమంచి శ్రీనివాసరావు, బండ్ల వెంకట సుబ్బారావు, షేక్ అబ్దుల్లా, పోలూరి జగన్మోహనరావు, వంకాయలపాటి శ్రీనివాసరావు, బాచిన శ్రీనివాసరావు, రావి పూర్ణచంద్రశేఖర్, యనమండ్ర కృష్ణమోహన్, చల్లా మధుసూదనరావు, డిటిపి ఆపరేటర్లు కుర్రా అనంతలక్ష్మి, మద్దినేని నిర్మల, మండవ రాఘవ, జరుగుల పార్వతి, స్టాంపు వెండర్లు బాచిన శ్రీనివాసరావు, అమరా రామమోహనరావు, రావూరి రంగారావు పాల్గొన్నారు.


సమ్మెలో దస్తావేజులేఖరులు

ప్రజల భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ

ప్రజాశక్తి - అద్దంకి

బాబు హామీలు - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ నేటి నుండి 45 రోజుల పాటు జరిగే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ నిర్వహణపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత నాలుగేళ్లుగా వైసిపి ప్రజలకు చేస్తున్న మోసాలను తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. ఆడబిడ్డల్ని మహాశక్తిగా మార్చే మహాశక్తి పథకం, ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18నుంచి 59ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1500, ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15వేలు, యువతకు రూ.3వేల నిరుద్యోగ భృతి, 20లక్షల ఉద్యోగాల భర్తీ, రైతులకు ఏడాదికి రూ.20వేలు, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు, పూర్ టు రిచ్‌తో పేదల్ని ధనికులుగా చేసేందుకే మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ గొట్టిపాటి


డాక్టరేట్ పట్టా అందుకుంటున్న కమతం శృతి

బయోటెక్నాలజీలో శృతికి డాక్టరేట్

ప్రజాశక్తి - రేపల్లె : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 39, 40 స్నాతకోత్సవంలో వైస్ ఛాన్సలర్ రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను బయోటెక్నాలజీ విభాగంలో రేపల్లె మండలం పిరాటలంక గ్రామానికి చెందిన కమతం శృతి అందుకున్నారు. ఆచార్య కె కస్తూరి పర్యవేక్షణలో మెరైన్ నోకార్డియోప్సిస్ దాసన్‌విల్లి కెఎస్‌బి 5 నుండి వేరు చేయబడిన బయోయాక్టివ్ సమ్మేళనాల యాంటీమైక్రో బయల్, యాంటీ ఆక్సిడెంట్, సైటోటాక్సిక్ కార్యకలాపాల అంశంపై శృతి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఎస్‌కెడి యూనివర్సిటీకి చెందిన ఆచార్య డి సురేష్ కుమార్ ఎక్స్ టర్నల్ ఎగ్జామినర్ శృతి పరిశోధన ఫలితాలపై సంతృప్తి చెంది డాక్టరేట్ పట్టాను అందించారు. ఈ కార్యక్రమంలో బయోటెక్నలజీ విభాగాధిపతి కృష్ణసత్య, సైన్స్ జీన్ అండ్ బివి ఎస్ ఫైర్ పర్సన్ సింహచలం, శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.ం

మాతా శిశు మరణాలను నివారించాలి

ప్రజాశక్తి - వేటపాలెం : క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది మాతా శిశు మరణాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని జిల్లా ఇమ్మ్యూనిటీ ఆఫీసర్ టి వెంకటేశ్వర్లు అన్నారు వేటపాలెం బండ్ల ఆదెమ్మ మెమోరియల్ ప్రాథమిక వైద్యశాలలో ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు వారి పరిధిలోని జనాభాకు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో రాష్ట్రంలో బాపట్ల జిల్లా ఐదవ స్థానంలో ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం, పందిళ్లపల్లి వైద్యాధికారులు ఎస్‌హెచ్ సాంసన్, కె బాలరాజు, సురేష్ బాబు, బివి బ్రహ్మం, ఎఫ్‌డిపి, సిహెచ్‌ఓ నాగేశ్వరరావు, గురవమ్మ, ఎంపిహెచ్‌ఈఓ సిహెచ్ శేషు బాబు, ఎంపిహెచ్‌ఎస్ ఎం పిచ్చియ, మార్తమ్మ పాల్గొన్నారు.

పోలీసు చేతికి రాఖీలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా పోలీసులకు విద్యార్థినిలు రాఖీలు కట్టారు. స్థానిక జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల నుండి కొంతమంది బాలికలు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి సీఐ సూర్యనారాయణ, ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్‌కు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి రాఖీలు కట్టి ఆనందాన్ని పోలీసులతో పంచుకున్నారు. ఈసందర్భంగా సిఐ సూర్యనారాయణ దిశ చట్టం గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఆపద వచ్చినప్పుడు దిశ ఎస్ఓఎస్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించినారు. బాలికలు పోలీస్ స్టేషన్ ఆవరణ గురించి తెలుసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థినులను అభినందించారు.

అనుమతులు లేకుండా మైనింగ్

ప్రజాశక్తి - రేపల్లె

ఇసుక అక్రమ మైనింగ్‌ను అరికట్టటంలో అధికారులు విఫలమయ్యారని జై గౌడ్ బహుజన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బొర్రా శ్రీనివాసరావు ఆరోపించారు. మండలంలోని పెనుమూడి కృష్ణ నది సమీపంలో అక్రమ మైనింగ్ జరుగున్న ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. పెనుమూడి, భట్టిప్రోలు మండలం ఓలేరు సమీపంలోని కృష్ణా నదిలో కొంతమంది పెత్తందారులు ఇసుక తవ్వకాలు చేస్తున్నా అధికారులు దృష్టిపెట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బక్కెట్లతో ఇసుక తోడుకుని వచ్చే కూలీలకు ఒక ట్రాక్టర్ ఇసుక లోడ్ చేసినందుకు రూ. 800 కూలీ ఇస్తున్నారని, నది గట్టుపైన కూర్చోని ప్రతినిధులు ట్రాక్టరు రూ.2200వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇదే ఇసుకను రేపల్లెలో రూ. 4500కు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు.

ధర్నాలను జయప్రదం చేయండి

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హనుమారెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఈనెల 4న నాగులపాడు మండలం, 5న మద్దిపాడు మండలం, 6న ఒంగోలు మండల కార్యాలయాల వద్ద గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమా రెడ్డి కోరారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ధర్నాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ మల్లవరం ప్రాజెక్టు పూర్తై 14 సంవత్సరాలు అయినా ఆయకట్టు భూములకు కాలువల ద్వారా ఇప్పటికీ నీరు సరఫరా కాలేదన్నారు. భూములు ఇల్లు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు కూడా పరిష్కారం కాలేదన్నారు. నిర్వాసితుల కాలనీలలో మౌలిక వసతులు కల్పించలేదన్నారు. వరద నీటి దాటికి ప్రాజెక్టు మూడో నెంబర్ గేటు కొట్టుకుపోయిన 10 నెలలు గడిచిన ఇప్పటికీ బిగించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.647 కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్టు నిర్వహణ లోపం కారణంగా కొట్టుకుపోయిన మూడో నెంబర్ గేటు బిగించకపోవడంతో సాగు, తాగడానికి ఉపయోగపడాల్సిన నీరు సముద్రం పాలవుతుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువలకు మరమ్మతులు చేపట్టి, నిర్వాసితుల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. 80 వేల ఎకరాలకు సాగునీరు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ గేట్లు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్. చౌదరి మాట్లాడుతూ ఒంగోలు నగరానికి తాగునీటి ఏర్పడే ర్పడే పరిస్థితి ముందుందన్నారు. ఇటీవల గుండ్లకమ్మ నుంచి ఒంగోలు నగరానికి తాగునీటి ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను సరఫరా చేసే పైపులైనును ప్రారంభించారన్నారు. ఈ నేపథ్యంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు 3వ గేటును వెంటనే బిగించి నీటి నిల్వకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి చేపట్టిన మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్న ధర్నాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకుడు ఎస్‌డి.సర్దార్ , రైతు సంఘం జిల్లా నాయకులు కె.నాగార్జున, చెరుకూరి వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

అక్టోబర్ నాటికి 'వెలిగొండ'ను ప్రారంభించాలి

- రెండు సొరంగ మార్గాల ద్వారా నీటిని విడుదల చేయాలి
- సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతల డిమాండ్



మాట్లాడుతున్న సోమయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును అక్టోబర్ నాటికి ప్రారంభించి రెండు సొరంగ మార్గాల ద్వారా నీటిని విడుదల చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోం సిపిఎం ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, ఆమ్‌ఆద్మీ, కాంగ్రెస్, ఎంపిజె, బహుజన సైన్యం తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని గతంలో రెండు సార్లు ప్రకటించినట్లు తెలిపారు. మూడవ సారిగా 2023 అక్టోబర్ నెలకు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల 12న మార్కాపురం విచ్చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండు సొరంగ మార్గాల ద్వారా ఒకేసారి నీటిని విడుదల చేస్తామని, నిర్వాసితులందరికీ మెరుగైన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి చెల్లిస్తామని చెప్పారన్నారు. ఆ హామీ నిలబెట్టుకోవాలని కోరారు. పశ్చిమ ప్రకాశంలో కరవు ఛాయలు నెలకొన్నాయని, అనాదిగా పశ్చిమ ప్రకాశం కరవు కాటకాలతో వ్యవసాయంలో వస్తున్న నష్టాలతో రైతుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తాగునీరు, సాగునీరుకు అన్ని తరగతుల ప్రజలు తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఒక్కటే మార్గమన్నారు. ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి నీరు విడుదల చేయడమే ప్రభుత్వానికి తక్షణ కర్తవ్యం కావాలన్నారు. మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేశపోగు సుదర్శన్, టి.వై.రత్నం, ఎంపిజె నాయకులు షేక్ అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షేక్ రిహానా భాను, బహుజన సైన్యం నాయకుడు జనమాల నాగయ్య, సిపిఎం జిల్లా నాయకులు డికెఎం.రఫి, సిపిఎం మార్కాపురం పట్టణ నాయకులు పి.రూబెన్, జవాజ్, రాజు, బి.కాశయ్య, కట్టా సుబ్బారావు, తిరుపతయ్య, రైతు సంఘం మార్కాపురం డివిజన్ నాయకులు ఏరువ పాపిరెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు దారివేముల వందన్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్‌కె.జబ్బార్, కె. భాస్కర్, సిఐటియు నాయకులు కె. సుబ్బరాయుడు, జి. చెన్నకేశవులు. సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద చర్యలను ప్రతిఘటించాలి

గ్రామాల్లో సమరభేరి జాతా ప్రచారం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

బిజెపి మతోన్మాద చర్యలను ప్రతిఘటించాలని సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు కోరారు. అధికధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని , విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ చేపట్టిన సమరభేరి జాతా మండలపరిధిలోని సంత నూతలపాడు, చంద్రపాలెం, గంగవరం, గుమ్మళంపాడు, ఎనికపాడు, మాచవరం, చిలకపాడు, తక్కెళ్ళపాడు, ముంగమూరు, పేర్నమిట్ట, కామేపల్లివారిపాలెం, గుడిపాడు, లక్ష్మీపురం, గురవారెడ్డి పాలెం, రుద్రవరం, ఎండ్లూరు, మైనంపాడు గ్రామాలలో గురువారం ప్రచారం నిర్వహించింది.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభుత్వం మైనారిటీలపై దాడులు చేస్తూ దేశంలో మత ఉన్మాదాన్ని ప్రేరేపిస్తుందన్నారు. దేశ సంపదనుకార్పోరేట్ వర్గానికి దారదత్తం చేస్తుందని విమర్శించారు. మరో వైపు ధరలు పెంచి ప్రజలపై భారాలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, ఎ.వెంకటేశ్వర్లు,ఎ.శేషారావు, యన్.వెంకట నరసింహారావు ,బి.పద్మ, ఎన్.మాలతి, షేక్ మస్తాన్, హనుమంతరావు, టి.రాము,షేక్ నాగూర్‌బి, కె.పెద్దబ్బాయి, అన్ను, వెంకట సుబ్బారావు, డి.చినబాబు ,కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమర భేరి జాతాను విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు రత్నారెడ్డి కోరారు. నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4 వరకూ సమర భేరి జాతా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా మండల పరిధిలోని అరి వేముల, ఉప్పలపాడు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సమర భేరి జాతాకు సంబంధించిన కరపత్రాలు పంంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు త్రిప్పి కొట్టాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు సందు వెంకటేశ్వరరావు కోరారు. పెంచిన విద్యుత్ ఛార్జీలలు, నిరుద్యోగం, అధిక ధరలకు వ్యతిరేకంగా సమర భేరి జాతాలో భాగంగా స్థానిక గడియారస్తంభం సెంటర్, లంకోజనపల్లి రోడ్‌లో ప్రచారం నిర్వహించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ విదేశాలలోని నల్లధనాన్ని తీసుకొని వచ్చి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని, ఏడాది 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెవి.పిచ్చయ్య, నాగేశ్వరరావు, జాన్, సామ్యేలు పాల్గొన్నారు. **టంగుటూరు :** ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కన్వీనర్ వేశపోగు మోజెస్ తెలిపారు. కేంద్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి జాతా నిర్వహించారు. అందులో భాగంగా కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోజెస్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు ప్రజలకు పెను భారంగా పరిణమించాయన్నారు. రూ.400లకే వంట గ్యాస్ ను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టంగుటూరి రాము, టంగుటూరి వెంకట్రావు, సిహెచ్.పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



సంతనూతలపాడులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



టంగుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

3న దాచూరి రామిరెడ్డి వైద్య శిబిరం

మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో జిబిఆర్ ఫౌండేషన్ సహకారంతో స్థానిక డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలులో ఈనెల 3న ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి. హరిబాబు, డాక్టర్ చాపల వంశీకష్ణ, డాక్టర్ ఎల్. జాన్ రిచర్డ్స్, డాక్టర్ ఎస్. ధీరజ్ బాబు, డాక్టర్ ఎస్. సందీప్ ప్రకాష్, డాక్టర్ పి. చైతన్య, డాక్టర్ జి.చైతన్య, డాక్టర్ యం. రవితేజ , డాక్టర్ జివి. సుబ్బారెడ్డి వైద్యసేవలు అందిస్తారని ఆయన తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులు 2 రోజుల ముందుగా షుగరు, బిపి. పరీక్షలు చేయించుకు రావాలన్నారు. 2 నెలలకు సరిపడే మందులు రూ. 200 ఇస్తామన్నారు. తక్కువ ధరకే ఇన్సులిన్ ఇస్తామన్నారు. బిపి, షుగర్, పక్షవాతం రోగులు ఈ అవకాశం ఉపయోగించు కోవాలన్నారు. పూర్తి వివరాలకు మాదాల వెంకటరావు 94903 00076, 9490324140 సంప్రదించాలన్నారు.

శానిటరీ సెక్రటరీకి షోకాజ్ నోటీసు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు నగరంలోని సత్యనారాయణ పురం, బాలకృష్ణపురం, అరవై అడుగుల రోడ్డు, యాదవుల బజార్, ఇందిరా నగర్ ప్రాంతాలలో గురువారం పర్యటించారు. సంబంధిత ఏరియా సచివాలయ శానిటరీ సెక్రటరీ విధులకు హాజరు కాకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఆయన షోకాజ్ నోటీసు జారీ చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆప్రాంతాల్లో చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత పనులను కమిషనర్ పరిశీలించారు.

సచివాలయంలోతనిఖీ .....

కమిషనర్ వెంకటేశ్వరరావు రాజపానగల్ రోడ్డులోని సచివాలయం -1ను తనిఖీ చేశారు. సమయానికి విధులకు రాని సచివాలయ అడ్మిన్ సెక్రటరీ, ఇతర ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు పట్టీలను, మూమెంట్ రిజిస్టర్‌లను కమిషనర్ పరిశీలించారు. సచివాలయం పరిధిలో వసూలు చేస్తున్న ఆస్థిపన్ను, కులాయి పన్ను, యూజర్ ఛార్జీల గురించి సిబ్బందితో చర్చించారు.



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్